రంగ నాయకుల నవ్వు

కొ. తిరుమలరావు

ఆ సాయంత్రం మా క్లబ్బులో. చర్చ రాకెట్ల పైనా, అంతరిక్షయానం పైనా జరుగుతూ ఉన్నది. ఇంకా ఎంత కాలంలో గ్రహాలను చేరగలమనే సమస్య తీవ్రంగా చర్చిస్తున్నాము. చివరకు గణపతి రావుగారి అభిప్రాయ మేమిటని అడగక తప్పిందికాదు. ఆయన వెంటనే కొంచెం గంభీరంగా ఈ ప్రశ్న వేశాడు : "భూమిని వదిలి వెళ్లడం తప్ప భూగోళాని కెవరూ రారని మీ రెండు కనుకోవాలి ?" దానికి మేము ఇంచుమించు నిరుత్తరులమే అయి వూరుకున్నామని చెప్పాలి. కాని, శర్మ అందరి కన్నా ముందు తేరుకుని, "ఇటువంటి అతి ముఖ్యమైన సమస్యని మీరే పరిష్కరించాలి గాని మేమేం చెయ్యగలం ?" అన్నాడు అతి వినయంగా. గణపతి రావుగారు కనుబొమలు పైకి ఎగురవేసి కళ్లు మూసుకున్నారు గాని ఏమీ అనలేదు.

"ఏగిరే సాసర్లూ, కప్పులూ .... " అంటూ అచారి మొదలుపెట్టాడు కాని గణపతిరావుగారు అతన్ని పూర్తిచేయనివ్వలేదు. ఇక చాలు నన్నట్టు ఒక చెయ్యి పైకెత్తి, "అవన్నీ ఈ రోజులవి. ఈ భూగోళానికి వచ్చేవాళ్ళు ఇప్పటివాళ్లా ?" అన్నాడు "మరెప్పటి వారని" మే మందరం ఒక్కసారిగా అడిగాము.

"గొంతుక ఎండి ఉంది. కాఫీ త్రాగుదామని ... " గణపతిరావుగారు అర్ధోక్తిలోనే ఆపి గొంతు సవరించుకున్నారు. ఆ తర్వాత ఒక చుట్ట వెలిగించారు. శర్మ ఆయన ఉద్దేశ్యం కనిపెట్టి ఒక కాఫీ తెప్పించాడు

పట్టాభిగారిని గురించి మీరు వినే ఉంటారు. వినకపోయినా ఫరవాలేదు (అన్నారు గణపతిరావుగారు). కలెక్టరుగా రిటైరై చిన్నప్పటినుంచీ తనకి ఆసక్తి ఉన్న ఖగోళశాస్త్ర పరిశోధనలో పడిపోయాడు. ఒక టెలిస్కోపుతో ఎప్పుడూ ఆకాశంలోకి చూస్తూ ఉండేవాడు. కొన్ని విషయాలలో ఏమైనా సందేహాలు వస్తే నాతో సంప్రదిస్తూ ఉండేవాడు. నే విప్పుడు చెప్పబోయే కథ జరగటానికి కొంచెం కాలం ముందు ఆయన హైద్రాబాదుకు బాగా ఉత్తరంవైపున్న ఒక చిన్న వూరిలో తన నివాసం ఏర్పరచుకున్నాడు. ఈ ఊరు కొండల మధ్య చాలా ప్రశాంతంగా ఉండేది. అందులోనూ పట్టాభి ఇల్లు కొండచరియ నానుకొని ఒంటరిగా ఉండేది. మంచి వాతావరణం, తన పరిశోధనలకు సౌకర్యంగా ఉండేదని ఆయనే అనేవాడు. ఇంటిలో ఆయనా ఇద్దరు ముగ్గురు పనివారూ తప్ప వే రెవరూ ఉండేవారు కాదు—ఆయన భార్య కొన్ని సంవత్సరాల క్రితమే చనిపోయింది. పిల్లలిద్దరూ వేరువేరు చోట్ల ఉద్యోగాలు చేసుకుంటూ ఉండేవారు. నరే, అప్పటి కింకా స్పుట్నిక్‌లూ, వయోనీర్లూ కలలో కూడా కనపించలేదనటం అతిశయోక్తి కాదు. పట్టాభిమాత్రం అంతరిక్షయానంపైన చాలా ఆలోచన చేసినవారిలో ఒకడు. నాకు తెలిసిన విషయాలను అడుగుతుంటూ ఉండేవాడు. పురాణాలలోనూ, కట్టు కథలలోనూ చెప్పబడ్డ విమానయానం గురించి తన సిద్ధాంతాలను ప్రతిపాదించి వాటిపైన నా అభిప్రాయం కోసం ఎదురుచూస్తూ ఉండేవాడు.

ఒకరోజు ఆయన వద్దనుంచి నాకొక టెలిగ్రాం వచ్చింది వెంటనే బయలుదేరి రావలసిందని. మర్నాడే రైలులో రిజర్వేషన్ దొరకడం చేత రాత్రి బండికి ప్రయాణమయ్యాను, ఇదేదో పెద్ద సందేహమే అయివుంటుం దనుకుంటూ. నా కంపార్టుమెంటులో నేను తప్ప ఎవరూ లేరనుకుంటూ ఉండగా ఒకాయన హడావుడిగా వచ్చి ఎక్కాడు. ఆయన కూలీకి డబ్బులిచ్చి పంపించాడో లేదో ఇంజన్ కూతవేసి బయలుదేరింది. పెద్ద నిట్టూర్పుతో సీటులో కూలబడ్డాడు ఆయన.

"అదృష్టవశాత్తు రైలు తప్పిపోలేదు," అన్నాను నా సానుభూతి తెలుపుతూ.

"ఏమన్నారు ? ఏమిటి ?" అని కొంచెం అదిరిపడి, "నిజమే ! చాలా ఆలస్యంగా వచ్చాను" అని ఒప్పుకున్నాడు.

ఎంతదాకా వెడుతున్నారని నే నడిగిన ప్రశ్నకు ఆయన యిచ్చిన సమాధానం నాకు కొంచెం ఆశ్చర్యం కలిగించింది సరిగ్గా నేను దిగిన స్టేషన్‌లోనే దిగి పట్టాభి ఉన్న వూరికి వెడుతున్నాడుట. నా గమ్యస్థానం కూడా అదేనని తెలిపాను.

స్పుత్నిక్‌లు, వయోనీర్లు మనిషి గ్రహాలను ఎంత కాలం కావడం సహజమే. మనిషికి రమూ లేదు. అయితే భూగోళ అని ఎవరైనా ప్రశ్నిస్తే ఉంచండి.

నీలంగా వెలిగిపోతున్న దిగిన దానిలోనుంచి బయటికి ఉన్నా మూసుకళ్లు. అంబులా పాపం! నవ్వంటే జలుబు అనుకొన్నాడో తెలియదుగాని..



"అలాగా! మీ కక్కడ ఏం పని?" కొంచెం తీవ్రంగా అడిగాడేమో ననిపించింది.

"ప్రత్యేకమయిన పనేమీ లేదు కాని, నా స్నేహితుడు పట్టాభిని చూడటానికి వెడుతున్నా" నని సమాధాన మిచ్చాను. ఆయన "ఊ!" అని హుంకరించి ఊరుకున్నాడు. ఆయన ధోరణి వింతగా తోచి అడిగాను, "మరి మీరో?" అని. ఆయన మొదట్లో కొంచెం తటపటాయించాడు. ఆ తర్వాత తెలిసింది నాకు ఆయన ఒక భాషా శాస్త్రజ్ఞుడనీ, ఒక 'పరిశోధన కోసం' ఆ వూరికి వెడుతున్నాడనీ. 'పరిశోధన' అనే మాట వాడినప్పుడు మాత్రం కొంత సందేహించాడా అనుకున్నాను. కాని అప్పటికి నే నా విషయం అంతగా పట్టించుకోలేదు. పండిత లోకం నాకు అపరిచితం కాదు. కనుక అతి పురాతన భాషలలో మంచి పాండిత్యం గలవాడని పేరు గడించుకున్న ప్రొఫెసర్ రంగనాయకులు ఈయన తప్ప మరెవరూ కాదని తెలుసుకోగలిగాను. ఈ సంభాషణ జరిగిన తరువాత ఇద్దరం కొంతసేపు మాట్లాడలేదు. "నాకు కొంచెం పని ఉంది" అని ఆయన తన సంచీలోనించి తీసిన ఫోటోలూ, కాగితాలూ తిరగవేస్తూ వాటి పరీక్షలో నిమగ్నుడై పోయాడు. అవి ఏవో భాషా శాస్త్రానికి సంబంధించిన వని గ్రహించాను రెండు మూడు సార్లు పలకరించినా ఆయన సరిగ్గా సమాధాన మివ్వలేదు. నా కెందుకులే అని వూరుకున్నాను.

మర్నాడు మేము దిగవలసిన ఊరు చేరుకున్నాము. బస్సు ప్రయాణం అక్కరలేకుండా పట్టాభి తన కారు పంపించాడు. ఆయన డ్రైవర్ సీతారామయ్య నాకు కొన్ని దశాబ్దాలుగా తెలుసు. నన్నెంతో వినయంగా పలుకరించి కారు వద్దకు తీసుకువెళ్ళాడు. రంగనాయకులు మా వైపు ఒక సారి పరీక్షగా చూసి బస్సు కోసం వెళ్లిపోయాడు సాధారణంగా అయితే ఆయనను కూడా నాతో రమ్మని పిలిచేవాడినేమో కాని రాత్రి ఆయన నాతో ముభావంగా ప్రవర్తించడం నాకు కొంచెం విసుగుపుట్టించింది. అదీ కాక ఆయన వెళ్లిన తొందర చూస్తే నా కసలు మాట్లాడే అవకాశం దొరికేది కాదనిపించక తప్పదు.

డెబ్బై, ఎనభై మైళ్ల దూరం సీతారామయ్య వంటి డ్రైవరు కొక లెక్కకాదు. దానికి తోడు ఆ ప్రదేశం బాగా నిర్జనంగా ఉండేమో అతి వేగంగా తోలుకు వెళ్లిపోయాడు. పట్టాభిగారు నాకు అంత అవసరంగా పంపిన టెలిగ్రాము లోని అంతరార్థ మేమిటో తెలుసుకుందామని సీతారామయ్యని అడిగి చూశాను. అతనికీ ప్రత్యేకంగా ఏమీ తెలిసినట్లు లేదు. కాని, ఈ హడావుడి అంతా పట్టాభి ఖగోళశాస్త్రపరిశోధనలకు సంబంధించినదనేనని తెలుసుకున్నాను. అంతకు ముందు రోజు ప్రకాశరావని పట్టాభి స్నేహితుడు ఒకాయన కూడా పట్టాభి ఇంట్లో వచ్చి దిగినట్లు చెప్పాడు ఈ ప్రకాశరావును గురించి నేను విన్నాను గానీ మనిషితో పరిచయం లేదు. జియోలాజికల్ డిపార్టుమెంటులో ఒకప్పుడు పనిచేశాడని పట్టాభికి కొంచెం దగ్గర స్నేహితుడనీ తెలుసు. అయినా నే నుండగా పట్టాభి మరొకరి సహాయం ఎందుకు అర్థిస్తున్నాడో నాకు సరిగా బోధపడలేదు.

గుమ్మం దగ్గర పట్టాభి, ఇంచుమించు ఆయన వయసే ఉన్న మరొక అపరిచిత వ్యక్తి నుంచొని ఉన్నారు. ప్రకాశరావు ఆయనే అయిఉంటాడని వూహించడానికి నాకు అట్టే సేపు పట్టలేదు. కుశలప్రశ్న లయిన తర్వాత నాకాయనను పరిచయం చేశాడు. నా పేరు అంతకుముందే అతను విన్నాడుట. నన్ను గురించి చెప్తూ, "గణపతిరావుని కూడా అందుకే పిలిచాను. ఎటువంటి సమస్య వచ్చినా అతన్ని సంప్రదించటం అలవాటని నీ కింతముందే చెప్పానుగా!" అన్నాడు. 'అలాగా!' అని ఆయనవైపు ఆశ్చర్యంగా చూశాడు.

"సరేకాని, ముందు స్నానం, భోజనం కానీ గణపతిరావ్! తర్వాత అన్ని విషయాలూ మాట్లాడుకుందాం!" పట్టాభిగారు నన్ను తొందర పెట్టారు. భోజన మయిన తర్వాత కొంతసేపు నిద్రపోవడం నాకు అలవాటు. నేను లేచేసరికి మధ్యాహ్నం మూడు గంటలు దాటింది. కాఫీ త్రాగేందుకు పట్టాభి, ప్రకాశరావులతో క్రింది

గా పాతకాపులైన ఈ కాలంలో
లో చేరగలడన్న ప్రశ్న ఉత్పన్నం
లాంటి ఆశ ఉండడంలో అబ్బు
నికి వచ్చేవాగు ఎవరూ ఉండరా?
సమాధానం చెప్పలేము. అదలా

వస్తువు ఆకాశంలోంచి భూమికి
వచ్చింది ఆ ఆకారం. మనిషిలాగే
మూడోది సరిగ్గా నడిచె త్రిమీద.
కున్నాడో లేక జలుబంటే నవ్వను

పోల్లో కూర్చున్నాను. అప్పుడు చెప్పాడు పట్టాభి అన్నీ సవివరంగా. వాటి సారాంశం ఇది : మే ముంటున్న కొంపకి అవతల ఒక పెద్ద చదరపు ప్రదేశం ఉన్నది. అక్కడ కొన్ని బ్రహ్మజముడు పొదలు తప్ప వృక్షవిశేషాలు వేరే ఏమీ లేవు. అసలా ప్రదేశమంతా ఒక ఎడారి వంటిది. చుట్టూ ఉన్న కొండలలో మాత్రం చెట్లు మామూలుగానే పెరిగేవి. ఇది పట్టాభికి కొంచెం వింతగా తోచింది. పరీక్షించి చూడగా అక్కడ కొన్ని శిథిలవిశేషాలు దొరుకుతాయని తెలిసింది. ఆ చుట్టు ప్రక్కల ప్రదేశంలో ప్రజలు కొన్ని కథలు చెప్పుకునేవారు. గంధర్వులొకప్పుడు అక్కడకువచ్చి దిగారనీ, వెళ్లేముందు అక్కడ శక్తి నొకదానిని స్థాపించి వెళ్లారనీ, మళ్లీ ఎప్పుడో తిరిగి వస్తారనీ వింతగా చెప్పుకొనేవారు. పట్టాభి వీటిని విన్న తర్వాత మరికొంత ఉత్సాహంగా తన పరిశోధనలను సాగించడం మొదలుపెట్టాడు. పరిగ్గా అంతకు మూడు రోజులకు ముందు అంటే మంగళవారం రాత్రి జరిగిన సంఘటన ఆయనను మా యిద్దరినీ—అంటే నన్నూ, ప్రకాశరావునూ—పిలిపింపజేసింది

ఆ రాత్రి పట్టాభిగారు తన టెలిస్కోపులోకి చూస్తూ ఉన్నాడు. సుమారు పన్నెండు గంటలకు ఆ ప్రదేశం పైన ఒక పెద్ద విమానం వెళ్లిన శబ్దం వినిపించింది. అక్కడివారి కిదేమీ క్రొత్త కాదు ఎందుకంటే విమానాలు అటువైపు తరచూ వెడుతూనే ఉండేవి. ఏమీ తోచక పట్టాభి తన టెలిస్కోపులో ఆ విమానంకోసం వెదకటం మొదలుపెట్టాడు. ఇంతలో ఆ శబ్దం మరీ పెరిగిపోవటమే కాక ఆకాశంలోకి ఏదో ఒక కాంతివంతమైన వస్తువు ఎగిరిపోవడం గమనించాడు చాలా వేగంగా వెళ్లిపోవడంవల్ల టెలిస్కోపులో ఒక మెరుపులాగ కనిపించి మాయమయింది. మళ్లీ వెతికినా కంట అగుపడలేదు. అది పోయిన దారిని పట్టి ఆ బయలుప్రదేశంవైపునుంచి వచ్చిఉండాలని నిర్ధారణ చేసుకున్నాడు పట్టాభి.

తెల్లవారగానే అక్కడికి ప్రయాణమై వెళ్లేముందు రాత్రి జరిగిన సంఘటనలను గురించి చుట్టుపక్కల వారిని కొందరిని ప్రశ్నించి చూశాడు. వారందరూ శబ్దం విన్నమాట నిజమే నన్నారు కాని, ఆ కాంతిని గమనించినట్లు ఎవరూ చెప్పలేదు. ఏదో విమానం కొంచెం క్రిందుగా వెళ్లి ఉందని భావించినట్లున్నారు. వీరి నిక ప్రశ్నించి లాభం లేదనుకుని ఆ బయలుప్రదేశానికి వెళ్లారు. కొంతసేపు వెతకగా ఒక లోతైన గొయ్యి కనిపించింది. అది అంతకుముందురోజు అక్కడ లేదు. లోతు వంద అడుగుల వరకూ ఉన్నది. తోడి వేసిన మట్టి చుట్టూ కుప్పలు కుప్పలుగా పడిఉన్నది. విచిత్ర మేమిటంటే ఆ గొయ్యి శుభ్రంగా, యంత్రంతో దొలిచివేసినట్లున్నది. అక్కడివారెవరూ ఒక రాత్రిలో అంత లోతు గొయ్యిని తవ్వడం అసంభవమని పట్టాభి గ్రహించాడు. రాత్రి తను చూసిన విమానం వంటి వస్తువుకూ దానికీ ఏదో విధమైన సంబంధం ఉందనే వూహ తట్టకపోలేదు. తట్టిందో లేదో నాకూ ప్రకాశరావుకూ టెలిగ్రామ్‌లు పంపించాడు. అంతేకాని తన అనుమానాలను ఆ వూరిలోని వారెవరికీ తెలుపలేదు.

ప్రకాశరావు రాగానే అక్కడికి వెళ్లాడు. అతనికి తోచిన వింతనే చెప్తాడని పట్టాభి తన కథనాన్ని ఆపి ప్రకాశరావువైపు సాభిప్రాయంగా చూశాడు. ప్రకాశరావు చెప్పినది ఇది : "భూమిలో పాతుకుపోయి ఉన్న వస్తువేదో పైకి తోసుకువచ్చి ఉండాలి. బయట నుంచి గొయ్యి తీసిన యంత్ర మేదైనా ఉండిఉంటే దాని జాడ తెలియకుండా పోదుకదా! రాత్రాడు దింపి గోతి అడుగునున్న మట్టిని పరీక్ష చేసి చూశాను. కనిసం [illegible] లేదు. కాని రేడియో ధార్మికత [illegible] గా తెలిసింది. అందులోనుంచి ఏదో మాణ [illegible] ధించిన యంత్రం ఒక [illegible] పోయిందని నా అనుమానం [illegible] పట్టాభి చూసిఉంటాడు. ఇంతకుపైన నేనేమీ చెప్పలేకుండా ఉన్నాను. గణపతిరావుగారి అభిప్రాయం ఏమిటో వినాలని ఉంది"

నేనేమీ తొందరపడి చెప్పదలచుకోలేదు. "ఒక సారి అక్కడికి వెళ్లి చూసి వస్తే బాగుంటుందేమో ? మీ కిప్పుడు ఏమీ పని లేకపోతే వెంటనే ఎందుకు బయలుదేరకూడదు ?"

చాలా మంచి సలహా యిచ్చావని వారిద్దరూ నన్ను అభినందించారు. అక్కడకు కారు వెళ్లదు కాని దారి శుభ్రమైనదే ఉన్నది. అయిదు కావస్తోందనగా చేరుకున్నాము. ప్రకాశరావుగారు నాకు కొన్ని సాంకేతికమైన విషయాలు చెప్తూ ఉంటే జాగ్రత్తగా వింటూ ఆయనకు నా తోచినవి చెప్పాను. గొయ్యి అనడం కన్నా చాలా లోతైన నుయ్యి అనడం సమంజసమేమోననిపించింది. లైటు వేసి చూస్తే గాని అడుగు కంటికి అందటంలేదు.

హఠాత్తుగా వెనుక ఎవరో "మీ కిక్కడేం పని" అని అరవటం విని అందరం ఉలిక్కిపడ్డాము. కొంచెం ఆశ్చర్యంగా వెనక్కి తిరిగి చూశాను. ప్రొఫెసర్ రంగనాయకులు మా ముగ్గురి వైపూ కోపంగా చూస్తూ నుంచుని ఉన్నాడు. ఆ సాయంత్రపు టెండలో ఆయన కళ్లజోడు అద్దాలు కూడా మెరుస్తున్నాయి.

(గణపతిరావుగారు మాట్లాడటం మానివేసి, గొంతుక సవరించుకున్నారు. "ఈరోజు కాఫీ చాలా బాగుంది" అన్నారు శర్మ మళ్లీ కాఫీ తెప్పించాడు. గణపతిరావుగారు దానిని మెల్లిగా చప్పరిస్తూ కొంత సేపటివరకు కథ ప్రారంభించలేదు. మేము కొంచెం వత్తిడి చేసేవరకూ ఏదో ఆలోచనలో పడిపోయినట్లు కనుపించారు)

రంగనాయకులు మళ్లీ అదే ప్రశ్నను ఇంకొంచెం కోపంగా అడిగాడు. పట్టాభి, ప్రకాశరావు లిద్దరూ దుడుకుగా సమాధాన మిచ్చేట్లున్నారని గ్రహించి, వారిని నివారించి "అసలు మీకు మాత్రం ఇక్కడ ఏం పని, రంగనాయకులుగారూ ?" అని ఎదురు ప్రశ్న వేశాను. దానితో రంగనాయకులు నీళ్లు నమిలాడు. ఇదే అదను అనుకున్నారు కాబోలు పట్టాభి, ప్రకాశరావు లిద్దరూ అతన్ని డబాయించడం మొదలుపెట్టారు. ఒక చిన్న గొడవ బయలుదేరింది. ముగ్గురూ ఒకరి నొకరు మాటలనుకోవటం ప్రారంభించారు. నేను "ఆగండి !" అని కోప్పడేవరకూ వారి అరుపులు తగ్గనేలేదు.

"ఇలా అసభ్యంగా తిట్లుతిట్టుకొని లాభం లేదు. రంగనాయకులుగారూ ! మొదటి ప్రశ్న మీది గనుక మీకు జవాబు రావడం న్యాయం.కాని మీరు మర్యాదగా అడగలేదు. ఇప్పుడైనా మీకు సమాధానం కావాలంటే మీ ప్రవర్తనకు పశ్చాత్తాపం ప్రకటించడం అవసరం ..." అన్నాను నా మామూలు అధికారపూరితమైన స్వరాన్ని వాడుతూ.

రంగనాయకులు నా మాటల్లోని సత్యం గ్రహించినట్లున్నాడు. ఒక్క క్షణం ఆగి తను తొందరపడి అరచినందుకు చింతిస్తున్నానని గొణిగాడు. నేను జరిగిందంతా క్లుప్తంగా వివరించాను. ఆయన తన కథను చెప్పడం మొదలుపెట్టాడు. దాని సారాంశం యిది: సుమారు సంవత్సరం ముందు ఆయన కొక పురాతనమైన మట్టిఫలకం దొరి

అదీ కారణం

ఆబస్సులో ప్రయాణికులు క్రిక్కిరిసి ఉన్నారు. వెనక ఉన్నవారు ముందువాళ్ళకు కనుపించడంలేదు. ఒకామె ఆపసోపాలు పడుతూ లోపలికి చొరబడి నిలబడలేక కూర్చోడానికి జాగా ఇవ్వమని అర్థించింది. మామూలుగానే ఎవరూ చోటుఇవ్వలేదు. ఆమె విసిగిపోయింది. కోపమూ వచ్చింది. నానామాటలూ అంది. చివరికి "మా ఊళ్ళో అయితే ఆడవాళ్ళను చూడగానే లేచి సీటు ఇస్తారు. ఇక్కడి వాళ్ళకు మర్యాదే లేదు. హుం ఏం మగవాళ్ళు" అని చీదరించుకొన్నది.

"ఇంతసేపూ మీగొంతు విని మగవాడనుకొన్నాము" అన్నది ముందు వరసల్లో నుంచి ఒక కంఠం.

—లీల, లలిత (జమ్మికుంట)

కింది. దానిపైన భాష, "హరప్పా మొహంజో దారో భాషలకు సంబంధించినదైనా రంగనాయకులు తన పాండిత్యాన్నంతా ఉపయోగించి, చదివి పారేశాడు. ఆ చదివిన విషయం అత్యాశ్చర్యకరంగా ఉండడంచేత ఎవరికీ తెలియనివ్వలేదు. వేసుకున్న ప్రదేశం అందులో వర్ణించబడి యుండుటచేత తన పరిశోధనల కోసం అక్కడకు వచ్చానని చెప్పాడు.

'పరిశోధనలు' అన్నప్పుడు రైలు బండిలో ఆయన సంకోచం జ్ఞాపకం వచ్చి రంగనాయకులు ఏదో దాస్తున్నాడనే అనుమానం నాకు కలిగింది. వెంటనే నిలదీసి అడిగాను. ఆయన ఏదో చెప్పబోతూండగా పట్టాభి ఉండబట్టలేక తను చూసిన వింతను గురించి చెప్పాడు. ఆ గోతి విషయంలో తన అనుమాన మేమిటో కూడా చెప్పాడు. రంగనాయకులు ఆశ్చర్యానికి అంతులేదు.

"ఇంత జరిగిం తర్వాత మీకు నిజం చెప్పకతప్పదు. నేను చదివినదంతా కేవలం కథే అనుకున్నాను. కాని మీరు చెప్పిన దాన్ని బట్టి చూస్తే అందులో నిజం లేదనటానికి వీలులే దనిపిస్తోంది. అసలు విషయం ...." ఆయన మాటకు అడ్డు వచ్చాను.

"ఈ ఎండలో నిలుచుని మాట్లాడే బదులు సావకాశంగా ఎక్కడికైనా పోయి అన్ని విషయాలు చర్చించుకోవచ్చు." నా సలహా అందరికీ నచ్చింది. అందరం కలిసి పట్టాభి ఇంటికి చేరుకున్నాము. రంగనాయకులు మళ్లీ తన కథ ప్రారంభించాడు.

"ఆ భాష అతిపురాతనమైనదని ఇంతకు మునుపే చెప్పాను. కనీసం అయిదువేల సంవత్సరాల వెనుకటిదని నా అభిప్రాయం. దీనికి వ్యతిరేకమైన అభిప్రాయాలు కొన్ని ఉన్నాయనుకోండి. కాని మన కిది అప్రస్తుతం. దాన్ని అర్థం చేసుకోగలిగినవారు ప్రపంచంలో నేను తప్ప ఇంకెవరూ లేరనుకుంటాను. నేను చదివిన కథ వ్రాయబడిన కాలంలో ఇక్కడ వో చిన్న రాజ్యం ఉండేది. ఈ ప్రదేశం దాని ముఖ్యపట్టణంలోని భాగం అనటానికి బలమైన ఆధారా లున్నాయి.

"ఒకరోజున ఆకాశంలోనుంచి ఎవరో కొందరు విమానంలో దిగటం, అప్పటి రాజును కలుసుకొనటం, ఆ వ్రాతలో వివరింపబడి ఉంది. అలా ఆకాశంలోంచి దిగినవారు తాము పాలవెల్లికి ఒక వైపున్న నక్షత్రమండలినుంచి పాలవెల్లికి అవతల అంచున ఉన్న మరొక నక్షత్రమండలి వద్దకు చేసే ప్రయాణంలో అక్కడక్కడ ఉన్న గ్రహాలలో మజిలీలు చేస్తూ వెడుతున్నట్లు తెలిపారు. అత్యవధి అధికంగా లేకపోవటంవల్ల కొన్ని రోజులు మాత్రం ఆగి మళ్లీ ప్రయాణం మొదలుపెట్టారు. వారు మళ్లీ తమ స్వంతచోటుకి తిరుగు ప్రయాణం చేసేటప్పుడు భూమిని చూసుకుని వెళ్లగలమని చెప్పినట్టు తెలుస్తోంది. ఏ సంవత్సరంలో ఏ రోజున వస్తారో కూడా లెక్కవేసి చెప్పినట్లు వ్రాసి ఉంది. వారు ఈ ప్రదేశంలోనే దిగటానికి ప్రత్యేకమైన కారణాలు ఏవీ లేవు ఏదో వీలు చూసుకుని దిగారు. తమ సౌకర్యం కోసం ఈ ప్రదేశంలోనే ఒక యంత్రాన్ని నేల స్థాపించి వెళ్లేటందుకు అక్కడి వారి అనుమతిని తీసుకున్నారు. దాని ఉద్దేశ్యం ఏమిటో ఆ ప్రాంతంలో అప్పుడున్న ప్రజలకు సరిగా అర్థం కానట్లుంది. కాని, అంతరిక్షం నావికులు తిరిగి రావటానికి కొన్ని యుగాలు పడుతుందని మాత్రం వారికి తెలుసు. ఆ నావికులు అవసరాలను బట్టి చేసుకున్న ఏర్పాట్లలో ఇది ఒకటని తృప్తిపడి ఉంటారని నా నమ్మకం. మొత్తానికి అక్కడ ప్రజలీ ప్రయాణికులను చాలా ఆదరించి పంపారని గట్టిగా చెప్పవచ్చు.

"ఇదంతా ఒక కట్టుకథలాగ ఉన్నదని ఎవరైనా అంటారు. సాధారణంగా నాకు ఇటువంటి వాటిపైన నమ్మకం లేదు కాని శిథిల విశేషాలు ఏమైనా దొరుకుతాయని ఇక్కడికి వచ్చాను. పట్టాభిగారు చెప్పినది వింటే ఇందులో కొంత నిజం ఉందనిపించి తీరుతుంది. అసలు నాకు తెలియకుండానే నేను ఆ కథను నమ్మే ఉంటాను అందుకే గణపతిరావుగారు నన్ను ప్రశ్నించినప్పుడు కొంచెం తికమక పడటం జరిగింది. అప్పటి కాలమాన పద్ధతులు వేరే అయినా ఆ తిరుగు ప్రయాణపు తేదీని మన కాలెండర్‌లోకి మార్చాను. సరిగ్గా ఈ రాత్రి గాని, రేపు పొద్దున గాని ఆ నౌక భూమిని చేరుకోవాలి. అందుకే నేలలో పాతిన యంత్రం అంతరిక్షంలోకి వెళ్లిపోయి ఉంటుంది. ఎవరైనా దిగుతారేమో కూడా!

"ఒకవేళ దిగా రనుకుందాం. వారికి నాకు వచ్చిన భాష తప్ప రాదుకదా. నేను తప్ప వారితో ఎవరు మాట్లాడగలరు? ఒక్క మాటలో చెప్పాలంటే భూలోకానికీ, వారికీ కల సంబంధ మంతా నాలోనే ఇమిడిఉంది."

రంగనాయకులుగారు సగర్వంగా మమ్మల్నందరినీ కలయచూశాడు. ప్రకాశరావుగారి కీ ధోరణి కోపం తెప్పించటం గమనించి నేను చప్పున "మీ పాండిత్యాన్ని మేము కాదనటంలేదు. ఈరోజు రాత్రి మన మంతా అక్కడికి వెళ్దాం. ఒకవేళ ఆకాశంలోంచి ఎవరేనా దిగుతే మీకు నచ్చిన భాష ద్వారా సంప్రదించే హక్కు మీకు ఉంది. మాకు వారిని పరిచయం చేసే బాధ్యత గూడా మీకు ఉంది. ఒప్పుకుంటారా" అని అడిగాను. రంగనాయకులుగారు నా మాటలకు ఉబ్బిపోయి నే చెప్పినట్లే చేస్తా నన్నాడు. ప్రకాశరావుగారికి ఒక అనుమానం కలిగింది. "అంతదూరంనుంచి వచ్చిపోయే వాళ్లనిగురించి ఆ ఒక్క పలకపైన తప్ప ఇంకెక్కడా లేదేమండీ? పోనీ అవన్నీ నశించాయి అనుకున్నా, ఇవాళో రేపో రాబోయేవారు అంతరిక్షయానం సాధించినవారు, భూగోళానికి కనీసం రేడియోద్వారానైనా కబురు చేయరంటారా? మీరు అనువదించిన పార్శ్వ భాగాన్నే మళ్లీ పరిశీలించ గోరుతాను. వేరే విశేషా లేమైనా తెలుస్తాయేమో!" రంగనాయకులు గారికి కోపం వచ్చేసింది. "ఆమాత్రం నాకు తెలీదంటారా? చాతనయినంత మటుకు చేశాను వీలైతే మీరే చూసుకోండి" అని తన సంచీలోంచి కొన్ని కాగితాలు తీసి అందులో ఒక పెద్ద ఫోటో ప్రకాశ్‌గారికి విసురుగా అందిచ్చాడు. దానికి కాఫీని నాకు కూడా ఒకటి ఇచ్చాడు. అది ఆ మట్టిపలకమీద ఉన్న వ్రాత ఫోటో. నేనొకక్షణం పరిశీలించి ఆయనకు



గొంతు రాపిడా?

అమృతాంజనము

కొంచెం రాయండి

వెంటనే గుణం కనిపిస్తుంది

మీకు అమృతాంజనము ఎప్పుడు కావలసివస్తుందో మీకే తెలియదు. ఇంట్లో ఎప్పుడూ ఒక బుడ్డిని ఉంచండి. ఎంతైనా నమ్మకమైనది.

అమృతాంజన్ లిమిటెడ్
14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ
WT-AM/1093

నారసింహ తైలం

బంగారులో చేరినది మేహము, [illegible] నిస్సత్తువ వగైరా హరించి [illegible]లము రక్తవృద్ధిక్షీణమును 20, [illegible]బీరు 3-8-[illegible] పోసేజి రు 1-1-[illegible]

[illegible] అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేవి ( ) నెలూరుజిలా

తిరిగి ఇచ్చేశాను. ప్రకాశ్‌గారు కూడా బిక్క మొహం వేసి నన్ననుసరించారు

రంగనాయకులుగారు ఆ ఊర్లోనే ఒక పత్రం వంటి దానిలో బస ఏర్పరచుకున్నట్లు చెప్పాడు. పట్టాభి బలవంతంపైన ఆయ నింట్లోకి మారటానికి ఒప్పుకున్నాడు. సీతారామయ్య వెళ్లి సామాను తెచ్చుకొచ్చేశాడు.

మేమంతా ఇంటినుండి బయలుదేరేటప్పటికి ఎనిమిది కావచ్చింది. దారిలో రంగనాయకులు ఆ పాతభాషకు సంబంధించిన విషయాలు కొన్ని చెప్పాడు కొంచెం ఆత్మస్తుతికి అలవాటుపడ్డ వాడు కనుక తన ప్రజ్ఞను తనే పొగడుకొన్నాడు ఆ గోతిని చేరుకున్న తర్వాత కూడా ఆయన తన ఉపన్యాసం ఆపలేదు. తను చెప్పిన నగరం భూమి కింద పాతుకుపోయి ఉండవచ్చునని కొన్ని కారణాలు వివరించాడు. నేను చుట్ట కాలుస్తూ ఆయన మాటలకు ఊ కొడుతూ ఉండిపోయాను తక్కినవారు విసుగెత్తి దిక్కులు చూస్తూ ఊరుకున్నారు. ఘట్ట పారేసిన కొంత సేపటికి ఎప్పుడు పట్టిందో నన్నటి నిద్ర పట్టింది.

"గణపతిరావు!" అంటూ పట్టాభి నా జబ్బ పట్టుకుని ఆడించేసరికి మెళుకువ వచ్చింది.

"అదిగో అటు చూడండి!" రంగనాయకులు ఉత్సాహంగా చేత్తో చూపిస్తున్నాడు. పలుచని వెన్నెలలో ఆ బయలంతా కనుచూపు మేరవరకూ స్పష్టంగా కనిపిస్తోంది. పైకి చూశాను. ఆకాశంలోంచి నీలంగా వెలుగుతున్న వస్తువొకటి వేగంగా దిగుతోంది చూస్తూ ఉండగానే మాకు వందగజాల దూరంలో నేలమీద వాలింది మిణుగురు పురుగులాగ ప్రకాశిస్తోంది. ఆకారం బొంగరం తలని పోలి ఉన్నదనవచ్చు బొంగరం తిరిగితే వచ్చే ధ్వనే వస్తోంది. మే మందరం ఉన్నచోటనుంచి కదల్లేక చూస్తూ ఉండిపోయాం. రెండు మూడు నిమిషాలయింతర్వాత అనుకుంటాను ఆ వస్తువు పైభాగరేఖ ఒక చిలిక ఏర్పడి వెడల్పయింది అందులోంచి ఒక వింత ఆకారం బయటికొచ్చింది. సుమారు ఆరు అడుగుల ఎత్తు మనుషుల కున్నట్టు రెండు కాళ్లు, రెండు చేతుల వంటి అంగాలు ఉన్నాయి. కాని, తల కోంగా పొడుగ్గా, సన్నగా కనిపించింది. కొన్ని క్షణాలు ఆ విమానం వద్దనే నిలబడి ఆ తరువాత మా వైపుకి రావడం మొదలుపెట్టింది ఆ ఆకారం. నేను అందరికన్నా ముందు ధైర్యం చేసి ఎదురుగా వెళ్లాను నా వెంటనే రంగనాయకులు కూడా వచ్చాడు. కొంచెం సమీపంలోకి వచ్చిం తర్వాత తలకి మూడు కళ్ళు ఉండటం గుర్తించాను ఒంటిమీద మామూలు దుస్తులు కాక అదొకవిధంగా మెరిసే సూటు ధరించడం గమనించాను. (తరచు ఆకారం అనే బదులు వ్యక్తి అనే మాట వాడుతాను) ఇది మీ రందరూ గుర్తించాలి. మూడో కన్ను నుదురుమీద ఉందనుకుంటారేమో. సరిగ్గా నడి నెత్తిమీద ఉంది. ఒకరికొకరికి అయిదారు గజాల దూరం ఉందనగా అందరం ఆగిపోయాం. రంగనాయకులు ఇంకా దగ్గరికి వెళ్లి తన చేతిలోని ఫోటో జంకుగా ఆ వ్యక్తివైపు చాపాడు ఏమనుకున్నాడో ఆ వ్యక్తి

రంగనాయకులి నవ్వు

ఆ ఫోటోను గ్రహించాడు. చేతికి మూడే వ్రేళ్లు ఉండటం గమనించాను. కొంతసేపు దాన్ని పరీక్షించి మాకు అర్థంకాని శబ్దాలు కొన్ని చేశాడు. నేను వెంటనే ఆ ఫోటోలో కనిపించే భాష మాట్లాడుతున్నాడని గ్రహించి రంగనాయకులుతో చెప్పాను. రంగనాయకులు నావైపు తిరిగి "గణపతి రావుగారూ ఆ భాష చదవగలను గాని మాట్లాడడం రాదు. ఇప్పుడేం చేయాలి" అనడిగాడు. "కాగితంపైన వ్రాస్తే సరిపోతుంది" అన్నాను తడుముకోకుండా. రంగనాయకులు తక్షణం కలం తీసి ఆ ఫోటో వెనుక ఏదో వ్రాసి ఇచ్చాడు. దాన్ని పరీక్షించిన ఆ వ్యక్తి సంభ్రమంతో రంగనాయకుల వద్దనుంచి కలం తీసుకొని తను కూడా ఏదో వ్రాసి యిచ్చాడు. రంగనాయకులు ఆ వ్రాతని చదివి మళ్లీ ఏదో వ్రాసి ఆ వ్యక్తి కందించాడు. ఇలా రెండు మూడు సార్లు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. పట్టాభిప్రకాశరావులు ఇద్దరూ కూడా మా వద్దకు వచ్చి నిల్చున్నారు. ఏమి జరిగిందో సరిగ్గా చెప్పలేను. కాని ఆ వ్యక్తి రంగనాయకులు వ్రాసిన దానిని చదివి ఒక్కసారిగా ఆ ఫోటోను అవతలికి విసిరి గబగబ తన విమానం వద్దకు పరుగెత్తిపోవటం, క్షణంలో దానితో అంతరిక్షంలోకి అంతర్ధాన మయిపోవటం చూసి విస్తుపోయాం.

"ఏమిటి? ఏమి జరిగిందని" రంగనాయకులు చుట్టూ మూగాం. 'నాకూ అదే తెలీటంలేదు' అన్నాడు రంగనాయకులుగారు బాధగా. నేను తక్కినవారిని నూరుకొమ్మని నా అభిప్రాయం వెలిబుచ్చాను - రంగనాయకులు వ్రాసిన దేదో చదివి ఆ వ్యక్తి జడుసుకుని ఉంటాడని. వారు నాతో ఏకీభవించక తప్పలేదు. ఆ రాత్రి అంతా అక్కడే గడిపాము. కాని ఆ విమానం మళ్లీ కనుపించలేదు. బరువుగా ఇంటికి తిరిగి వెళ్లిపోయాం. రంగనాయకులు ఆ వెనుక వ్రాసిన దంతా నాకు వివరించి చెప్పాడు ముందు స్వాగతం అని వ్రాసి మేం మీ రాకను ఎదురు చూస్తున్నామని తెలియజేశాడు ఆ భాష తనెందుకు మాట్లాడలేక పోతున్నాడో క్లుప్తంగా చెప్పాడు. ఆ వ్యక్తి కొన్ని ఏళ్లముందు తామటు వెళ్లినట్టు అప్పటి భాషను తాను తీవ్రంగా నేర్చుకున్నట్టు వ్రాశాడు అప్పటి నాగరకత పూర్తిగా నశించి శిథిలమయి పోయిందని చెప్పిన తర్వాత రంగనాయకులు పట్టాభిగారు మొదట చూసిన విషయం అడిగాడు దానికి సమాధానం ఇలా వచ్చింది వారు ఆ యంత్రం ద్వారా భూమిపైన వాతావరణం మొదలైనవి తెలుసుకోటమే కాక వారు భూమిని సమీపించే సమయానికి అది పైకి ఎగసిపోగా దాని ద్వారానే తాము భూమి మీదకు దిగగలిగినదీ లేనిదీ తెలుసుకున్నారు. తమ నౌక భూమికి కొన్ని వేల మైళ్ల పైన పరిభ్రమిస్తూ ఉంటే భూమిపైన పరిస్థితులను మానవుల ద్వారానే అవగాహన చేసుకొని తక్కిన వారిని పిలుచుకొని వచ్చేందుకు ఆ

నమ్మకమైన
దంపుడుబియ్యం
«శ్రీవిజయ»
రైస్ కంపెనీలో
లభించును
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్ నెం. 704

శ్రీబాలాంజనేయప్రశ్న
మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. 2 రూ॥ M. O. చేయండి. నెలలువారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వ లైను, అరండల్ పేట, గుంటూరు-2.

మీ చపవతగ్గపే
జీవిత రహస్యాలు: మీ దాంపత్య సుఖాభివృద్ధికి అనేక గొప్ప రహస్యాలు గల పుస్తకం వెల రూ. 3-50.
యువతి: యువతులను గురించి మీ రెప్పుడు కనివిని ఎగుగని అనేకకుతూహల విషయాలమయం. వెల రూ. 3-50
సంతానం: దాంపత్య సుఖానుభవించు మాకూడ, గర్భనిరోధానికి 60 నవీన మార్గాలు. వెల రూ. 3-50.
దేశసేవ ప్రచురణాలు
ఏలూరు, ఆంధ్రకు వ్రాసే అసలు ఖరీదుకే వి.పి. ద్వారా మీ యింటికి పంపబడును.

LEUCODERMA
(శ్వేత కుష్ఠు)
వలన యెంతమాత్రం బాధపడనక్కరలేదు మావద్ద గల ప్రఖ్యాతి ఆయుర్వేద ఔషధములు సులభముగా, నమ్మకంగా తెల్ల, ఎఱ్ఱ మరకలు మైనవైనవి, శరీరంలో యేభాగమునందున్నా పోగొట్టును. వేనకు వేలు మా మందుల విజయమును గూర్చి ప్రశంసిస్తున్నారు. వైద్యుడు. మోతికి మందు పీపా 1 టికి రూ. 20/- మాత్రమే.
Vaidyaraj Ramsharan Lalgupta
(A) PO. Rajdhanwar (H.Bagh)

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీల గాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని క్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ చాలా మంచిది



క్రిమిదోషాన్ని నివారించగల వేప నూనెతో ఇంపైన సుగంధంతో తయారు చేయబడిన మార్గో సబ్బు అతి లేత చర్మానికి కూడా వాడతగినది. మార్గో సబ్బుకు విశేషంగా వచ్చే సురగ చర్మ రంధ్రాలలోనికి పోయి చర్మాన్ని అన్ని దోషాలనుంచి శుభ్రపరచగలదు. ఉత్పత్తి చేసేటప్పుడు ప్రతి పట్టంలోను పరీక్ష చేయబడిన మార్గో సబ్బు మిమ్ము మరింత పరిశుభ్రంగా, రోజంతా ఉత్సాహంగాను వుంచగలదు.

మార్గో సబ్బు

కుటుంబం మొత్తం వాడతగిన సబ్బు

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.

కేక్ 1 కి, టాప్సులు మినహా, చిల్లరధర 60 న. పై. లు.
దక్షిణఇండియా ఆఫీసు 5/149 బ్రాడ్వే మద్రాసు-1.

MC-14 TE

రంగనాయకుల కులసమస్య

చిన్న విమానంలో వచ్చారని చెప్పాడట, ఆ వ్యక్తి. ఆ సందర్భంలో ఆ వ్యక్తి వేసిన ప్రశ్న రంగనాయకులకి కొంచెం ఆశ్చర్యం కలిగించింది. 'మనుష్యులలో నవ్వు ఉన్నదా ?' అని ఆ ప్రశ్న. దానికి రంగనాయకులు వచ్చిన నవ్వుని ఆపుకుని 'ఎందుకు లేదు ? ఎప్పుడో అప్పుడు అందరికి నవ్వు పుట్టుకు వస్తుంది !" అని జవాబిచ్చాడుట. అంతే, ఆ వ్యక్తి మాయమయ్యాడు.

ఆ తరువాత ఎన్నిసార్లు చూచినా ఆ విమానం మళ్లీ కనిపించలేదు. రంగనాయకులు మాత్రం ఆ ఫోటో వెనుకవైపు వ్రాసిన 'సంభాషణ' పరీక్షిస్తే ఏదేనా ఆధారం దొరుకుతుందేమోనని ఎప్పుడూ దానిని ముందు వేసుకుని కూర్చునే వాడు. పట్టాభి, ప్రకాశరావు లిద్దరూ రంగనాయకులుదే ఏదో తప్పు ఉన్నదని సణిగేవారు. చివరకు వారి అనుమానమే నిజమని తేలింది. ఆ పాత భాషలో జలుబుకు, నవ్వుకు ఉన్న మాటలు ఇంచుమించు ఒకే రకంగా ఉంటాయిట. ఆ వ్యక్తి అడిగినది, జలుబు విషయం. రంగనాయకులు అది నవ్వు అనుకున్నాడు. ఆ జలుబంటే ఆ అంతరిక్ష నావికులకి విపరీతమైన భయం ఉండి ఉండాలి. జలుబు వంటి భయంకరమైన వ్యాధి ప్రబలంగా ఉన్నచోట దిగే బదులు వెళ్లిపోవటమే మేలు అని వారనుకుని ఉంటారు.

కొన్ని రోజుల తర్వాత ఎవరి దారిని వాళ్లు వెళ్లిపోయాం. భాషా పరిశోధనలో అశ్రద్ధ కూడదని రంగనాయకులుని మందలించి పంపాను.

గణపతిరావుగారు తన కథ ముగించారు. "ఈ సంగతి మీకు తప్ప వే రెవరికీ నిజంగా తెలియలేదా ?" మాలో ఎవరో ప్రశ్న వేశారు.

"లేదు" అన్నారు గణపతిరావుగారు.

"నా కొక సందేహం, తెలిగిందండి" శర్మ ఇంకా అతివినయంగానే మాట్లాడాడు. "నౌక తిరిగి వెళ్లి రావటానికి అన్నివేల యేళ్లు పట్టినట్టయితే అందులోనివారి సంగ తేమిటి ? ఆ వ్యక్తి అన్ని రోజులు బ్రతికాడా ?"

గణపతిరావుగారు అవహేళనగా ఇలా అన్నారు:

"నీకు వైజ్ఞానిక విషయాలు తెలిసినట్టు లేదు. ఐన్‌స్టయిన్ సిద్ధాంతాలప్రకారం కాంతి వేగం కన్నా వేగంగా వెళ్లగలిగితే కాలమానమే మారిపోతుంది. మరొక కప్పు కాఫీ ..... ★